

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు కుమార్ గౌడ్

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఇందిరమ్మ కమిటీలలో ప్రాధాన్యం ఇవ్వాలి: కుమార్

పంజాగుట్ట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక విషయమై ఇందిరమ్మ కమిటీ ఏర్పాటుకు జారీ చేసిన జీవో నంబర్ 33లో ప్రజల చేత ఎన్నుకోబడిన ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం వారిని అవమానపర్చడమే అవుతుందని తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు గడీల కుమార్ గౌడ్ అన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు దేవి రవీందర్, నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కోసం పనిచేస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన తీసుకొచ్చిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఇందిరమ్మ కమిటీలలో ఎందుకు ప్రాతినిధ్యం కల్పించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికే ఎంపీటీసీలకు నిధులు, విధులు, అధికారాలు ఇవ్వక వారిని ఉత్సవ విగ్రహాలుగా మారుస్తున్నారని అన్నారు. ఎంపీపీ, ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు వేసే యంత్రంగానే వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పునరాలోచించి ప్రజాప్రతినిధులకు ఇందిరమ్మ కమిటీలో భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం నాయకులు రాజు, సంగన్న, అశోక్, మోహన్ రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

నేడు టాటా మోటార్స్ 'దేశ్ కా ట్రక్ ఉత్సవ్'

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): తమ ట్రక్‌ల గురించి అవగాహన కల్పించడంతోపాటు తాజా శ్రేణిని పరిచయం చేసేందుకు ఈ నెల 18న నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా వద్ద దేశ్ కా ట్రక్ ఉత్సవ్ పేరిట ఒకరోజు మేళా నిర్వహించనున్నట్లు టాటా మోటార్స్ సంస్థ కమర్షియల్ వెహికల్స్ వైస్ ప్రెసిడెంట్ అండ్ బిజినెస్ హెడ్ రాజేష్‌కౌల్ తెలిపారు. హాజరైన వారికి ఫ్లీట్ పనితీరు, ఇంధన సామర్థ్యం, లాభదాయకత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు.



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

- 6 కిలోల సరుకు స్వాధీనం

అమీర్‌పేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతంలో గంజాయి పండించి నగరంలో విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన ఎస్ఆర్‌నగర్ పోలీసులు వారి వద్ద నుంచి 6 కిలోల 300 గ్రాముల గంజాయి, ఓ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో వివరాలను ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఒరిస్సా సరిహద్దుల్లో ఉన్న పాడేరు జిల్లా ముంచింగిపట్టు మండలం, సిర్లిమెట్ట గ్రామానికి చెందిన కిల్లో మాధవరావు(20) నగరంలోని ఎల్లారెడ్డిగూడలో నివాసం ఉంటూ అమీర్‌పేటలోని ఓ హోటల్‌లో సర్వర్‌గా పనిచేసేవాడు. ఆయన కొంత కాలం క్రితం పనిమానేసి వేరే హోటల్‌లో పనిచేస్తున్నాడు. ఇటీవల ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేశాడు. నెల నెల కిస్తులు కట్టాల్సిరావడంతో డబ్బులు లేక గతంలో తాను పని చేసిన హోటల్‌లో పరిచయం ఉన్న అలెక్స్, రాకేష్‌లను సంప్రదించాడు. ఇతని స్నేహితుడు అలెక్స్‌కు గంజాయి తాగే అలవాటు ఉంది. అలెక్స్ సలహాతో తన స్వగ్రామంలో పండించిన గంజాయిని తామే స్వయంగా అమ్ముకుంటే ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని సలహా ఇచ్చాడు. దీంతో మాధవరావు తన స్వగ్రామానికి వెళ్లి తన సోదరుడు కేశవరావు, పండిస్తున్న గంజాయిని తీసుకుని రైలులో నగరానికి తీసుకువచ్చి తాను ఉంటున్న ఎల్లారెడ్డిగూడలోని తన గదిలో పెట్టాడు. మరో మిత్రుడు మల్లుల రాకేష్‌తో కలిసి విక్రయించేందుకు బల్కంపేట సమీపంలోని నేచర్‌క్యూర్ రైల్వేస్టేషన్ వద్దకు చేరుకున్నారు. గంజాయి వ్యాపారం కొనసాగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఇన్‌స్పెక్టర్ తన సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి చేశారు. మాధవరావు, రాకేష్‌లు ఓ ద్విచక్ర వాహనంతో పట్టుపడ్డారు. వారి వద్ద నుంచి 6 కిలోల 300 గ్రాముల గంజాయి లభించింది. వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న అలెక్స్ గ్రామంలో గంజాయి పండిస్తున్న మాధవరావు సోదరుడు కేశవరావు కోసం గాలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. సమావేశంలో ఎస్ఐలు రాజు రాథోడ్, నర్సింగరావు, అఖిల, ఏఎస్ఐ బాలరాజు సిబ్బంది పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ పీహెచ్‌డీ ప్రవేశాలకు మోక్షం ఎప్పుడో..!

- నోటిఫికేషన్ ఇచ్చి 8నెలలైనా ముగియని ప్రక్రియ
- ఇంటర్వ్యూలు పూర్తయి 10 రోజులైనా వెల్లడికాని ఫలితాలు
- మెరిట్ లిస్ట్ కోసం అభ్యర్థులకు తప్పని ఎదురుచూపులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో పీహెచ్‌డీ ప్రవేశ ప్రక్రియ అభ్యర్థుల సహనానికి పరీక్ష పెడుతోంది. ఈ ఏడాది జనవరిలో పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ ఇచ్చిన అధికారులు.. ఎనిమిది నెలలుగా ప్రవేశాల ప్రక్రియను కొనసా..గిస్తూనే ఉన్నారు. నోటిఫికేషన్ జారీచేసిన ఆర్నెళ్ల తర్వాత గత జూలైలో ప్రవేశపరీక్ష నిర్వహించగా, అర్హత పొందిన అభ్యర్థులకు అక్టోబరు 3 నుంచి 7వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూల ప్రక్రియ ముగిసి 10 రోజులైనా మెరిట్ లిస్టు ప్రకటించకపోవడంతో అభ్యర్థులు వర్సిటీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

కొలిక్కిరాని 'టీసీ'ల వ్యవహారం..

యూనివర్సిటీలోని అడ్మిషన్ల విభాగం, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్అండ్) విభాగాల మధ్య ఇటీవల ఏర్పడిన 'టీసీ'ల వివాదం ఇంకా పరిష్కారం కాలేదు. వర్సిటీ నుంచి పీహెచ్‌డీ పూర్తి చేసిన అభ్యర్థులకు, ఆర్అండ్ డీ విభాగం నుంచి ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. మరోవైపు ఒక సబ్జెక్టులో పీహెచ్‌డీ పూర్తి చేసిన అభ్యర్థులు మరొక సబ్జెక్టులో పీహెచ్‌డీ ప్రవేశం పొందాలంటే టీసీ తప్పనిసరి అని అడ్మిషన్ల విభాగం అధికారులు స్పష్టం చేశారు. ఆర్అండ్ డీ విభాగం సిబ్బంది టీసీలు ఇవ్వక పోవడంతో, సుమారు 10 మంది అభ్యర్థులను అడ్మిషన్ల అధికారులు పెండింగ్‌లో పెట్టారు. చివరాకరికి కొందరు అభ్యర్థులకు టీసీలు లేకున్నా ఇంటర్వ్యూలకు అనుమతించిన అధికారులు, వారి పేర్లను మెరిట్ లిస్టులో పెట్టాలా, వద్దా అని సంశయిస్తున్నట్లు తెలిసింది. ఈ సమస్యను వీసీ, రిజిస్ట్రార్ స్థాయి అధికారుల దృష్టికి తెచ్చినా, వారు పట్టించుకోక పోవడమే మెరిట్ లిస్టు వెల్లడిలో జాప్యానికి కారణమని అడ్మిషన్ల విభాగం సిబ్బంది చెబుతున్నారు.

పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయండి

బంజారాహిల్స్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): వెంకటేశ్వరకాలనీ డివిజన్‌లో పలు కొత్త సీవరేజీ, మంచినీటి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ కార్పొరేటర్ మన్నె కవితా రెడ్డి బంజారాహిల్స్ డీజీఎం ఇంద్రశైలను కోరారు. గురువారం ఆమె మేనేజర్ శివకుమార్‌తో పాటు డీజీఎంతో పలు సమస్యలపై చర్చించారు. పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగుతూ ఇబ్బందికరంగా ఉన్నాయని, సమస్యలను పరిష్కరించాలని కోరారు.



బంజారాహిల్స్ డీజీఎం ఇంద్రశైలతో సమావేశమైన కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

ఎంఐజీలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు

భెల్‌కాలనీ, అక్టోబరు 17 (ఆంధ్రజోతి): ఎంఐజీకాలనీలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి తెలిపారు. రిమూవల్ ఆఫ్ లెగసీ వేస్ట్ పేరిట 21 రోజులు జరిగే ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని కాల నీలో ప్రారంభించి, పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను చేపట్టారు. పార్కులు, ఖాళీ ప్రదేశాలు, ప్రధాన రోడ్లకిరువైపులా నిర్మాణ వ్యర్థాలను వేసి పర్యావరణానికి హాని కలిగిస్తున్నారని పేర్కొన్నారు. ఇళ్లలోని చెత్తను బయట వేయకుండా స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని, ఇష్టానుసారంగా రోడ్లపై, పక్కన చెత్తవేయడం వల్ల అనారోగ్యానికి, అంటువ్యాధులకు గురవుతారని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు. తిలావత్, చిన్నా, వెంకట్‌రెడ్డి, కృష్ణయ్య, కుమార్, జీహెచ్ఎంసీ ఏఎంహెచ్ఓ శ్రీకాంత్‌రెడ్డి, భరత్, కాలనీ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌పైనే వ్యాపారాలు

- జనానికి ఇబ్బందులు

ఎర్రగడ్డ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): డివిజన్‌లోని పలు ప్రధాన రహదారుల్లో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీంతో పాదచారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఎర్రగడ్డ రైతు బజార్ ప్రాంతం నుంచి మూసాపేట బ్రిడ్జి వరకు ఉన్న ఫుట్‌పాత్‌లను పూర్తిగా ఆక్రమించుకొని తోపుడు బండ్లు, టీ స్టాళ్లు, జ్యూస్ బండ్లు, పూల దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు.

వీటిని తొలగించి, ఫుట్‌పాత్‌లను పాదచారులే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. హేమవతినగర్ సాయిబాబా దేవాలయం వెనకాల, తదితర రోడ్లలో ఫుట్‌పాత్‌లపై దుకాణాలను ఏర్పాటు చేశారు. కొన్ని నెలలుగా ఆ దుకాణాలు మూసి ఉన్నాయి. వాటిని తొలగించడానికి అధికారులు ముందుకు వస్తే వారిని బెదిరిస్తున్నారు.



హేమావతీనగర్ సాయిబాబా దేవాలయం వెనక ఫుట్‌పాత్‌పై దుకాణాలు



ఎర్రగడ్డ ఏజీ కాలనీ రోడ్డులో రమేష్ ఫిష్ స్టాల్ వద్ద వాహనాలు

ఫిష్ స్టాల్‌తో ట్రాఫిక్ ఇబ్బందులు

ఎర్రగడ్డలోని ఏజీ కాలనీ రోడ్డులో ఉన్న రమేష్ ఫిష్ స్టాల్ వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫుట్‌పాత్‌ను ఆక్రమించి వ్యాపారం చేస్తున్నారు. ఫిష్ స్టాల్‌కు వచ్చే వాహనాలు రోడ్డులో సగం వరకు పార్క్ చేయడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని వారు పేర్కొంటున్నారు. ప్రతి రోజు నిర్వహించే ఈ ఫిష్ స్టాల్ వద్ద ఆదివారం అయితే సమస్య మరింత తీవ్రమవుతుందని స్థానికులు వాపోతున్నారు. ఆక్రమణలు తొలగించి సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



జీహెచ్ఎంసీ నోడల్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న 2బీహెచ్‌కె అసోసియేషన్ సభ్యులు

సమస్యలను పరిష్కరించండి: 2బీహెచ్‌కే అసోసియేషన్

ఖైరతాబాద్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ ఇందిరానగర్ రెండు పడకల ఇళ్ల సముదాయంలో ఇంటింటికి సర్వే నిర్వహించిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం అధికారులు గురువారం ఇక్కడి సంక్షేమ సంఘం ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ నోడల్ అధికారి శ్రవణ్‌కుమార్, సిటీ లెవల్ టెక్నికల్ సెల్ అధికారిణి నూర్జహాన్, కిషోర్‌లు లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డీబీ అనిల్, ప్రతినిధులు సమస్యలతో కూడిన వినతి పత్రం అధికారులకు సమర్పించారు. ఇళ్లను తమకు అప్పగించి 2 సంవత్సరాలు గడచినా ఇప్పటివరకు ఇంటి చిరునామా ఇవ్వలేదని, మున్సిపల్ డోర్ నంబరు లేక ఆధార్ కార్డులను, రేషన్ కార్డులను పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచి నీరు సరిపడా అందడంలేదని, సమయపాలన లేకుండా ఇష్టానుసారంగా నీరు సరిపడా వదలడంలేదని, ఈ విషయమై నిర్ణయం తీసుకోవాలని కోరారు. బ్లాక్ బిలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకు సరిపోవడం లేదని, మరో ట్యాంకు ఏర్పాటు చేయాలని కోరారు. బ్లాక్ డితో పాటు పలు చోట్ల 2బీహెచ్‌కేకు చెందిన స్థలం కబ్జాకు గురవుతోందని తెలిపారు.

210 ఇళ్లకు ఒకే ఒక బోర్ ఉన్నదని, మరో పవర్ బోర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జనరేటర్లను పెట్టినా వాటికి కనెక్షన్లు ఇవ్వలేదని, వీటి స్థానంలో సోలార్ పవర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యలను ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరించేలా చొరవ చూపుతామని అధికారులు హామీ ఇచ్చారు.

సమావేశంలో అసోసియేషన్ సలహాదారులు నర్సింగ్‌రావు, యాదగిరి, కమిటీ ప్రతినిధులు విజయ్, వెంకటేష్, యాదగిరి, సాయి కుమార్, అశోక్ తదితరులు ఉన్నారు.

నేటినుంచి క్యాన్సర్, గుండెపోటుపై గ్లోబల్ హెల్త్ సమ్మిట్

ఆపీ అధ్యక్షుడు డాక్టర్ సతీష్

బర్కత్‌పుర, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్, గుండెపోటు వ్యాధులను తగ్గించే లక్ష్యం గా ఈ నెల 18, 19, 20వ తేదీలలో న్యూఢిల్లీలోని లిమెరిడియన్ హోటల్ లో 18వ గ్లోబల్ హెల్త్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ (ఆపీ) అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కత్తుల తెలిపారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత్ లో క్యాన్సర్, గుండె పోటు రోగుల సంఖ్య పెరుగుతోందని, ఇది ఆందోళన కరమన్నారు. కలుషిత ఆహారాలు, పాన్, గుట్కా, మద్యం వల్ల క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. పెరుగుతున్న కాలుష్యం కూడా ఇందుకు కారణమని వ్యాయామం, మంచి ఆహారం తీసుకోవడం ద్వారానే క్యాన్సర్, గుండె పోటు వ్యాధులను నివారించుకోవచ్చని అన్నారు. న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న గ్లోబల్ హెల్త్ సమ్మిట్ లో ప్రపంచవ్యాప్తంగా వివిధ వైద్య విభాగాలలో నిష్ణాతులైన భారతీయ వైద్య నిపుణులు, వైద్య పరిశోధకులు, వైద్య విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. పరిశోధకులు దేశంలో క్యాన్సర్, గుండెపోటు జబ్బులపై జన్యుపరమైన అంశాలు, వాతావరణ పరిస్థితులు తదితర వాటిపై పరిశోధన పత్రాలు సమర్పిస్తారని ఆయన తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆపీ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కత్తుల

రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన

- కిమ్స్ సన్ షైన్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ ఏవీ గురవారెడ్డి



హైదరాబాద్ సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ చట్టాల అమలు, మౌలిక సదుపాయాలు, వాహన భద్రతా చర్యలు, రహదారి భద్రతా కార్యక్రమాలపై దృష్టి సాధించడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని సన్‌షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ చైర్మన్, కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ ఏవీ గురవారెడ్డి తెలిపారు. ట్రామా డే సందర్భంగా గురువారం బేగంపేటలోని కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన అవగాహనలో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు రోడ్డు భద్రతా కార్యక్రమాల అవసరమని, మౌలిక సదుపాయాలు లేని ప్రాంతాల్లో ట్రాఫిక్ చట్టాలను అమలు చేయడం, ప్రజలకు అవగాహన కల్పించడం, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం లను బలోపేతం చేయడం వల్ల ప్రమాదాలను అరికట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. సర్వేజనా ఫౌండేషన్ వెనుకబడిన వర్గాలకు ప్రత్యేకంగా సంరక్షణ అందించడంలో కృషి చేస్తుందని డాక్టర్ గురవారెడ్డి తెలిపారు. స్టాప్ సంస్థ చొరవ, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ వంటి ప్రభుత్వ సంస్థల సహకారంతో రాబోయే దశాబ్దంలో రోడ్డు ప్రమాదాలను ఐదు శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

రోడ్డు ప్రమాదాల్లో గాయాల పాలైన వారికి నిపుణులైన ఆర్థోపెడిక్ సర్జన్ల సేవలు ఎంతో అవసరం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 1.3 మిలియన్ల మంది ప్రాణాలు బలిగొంటున్నారని, రోడ్డు ప్రమాదాలను పరిష్కరించడంలో గాయాల నివారణ, నిర్వహణ కీలకమైన అంశమన్నారు. ట్రామా సెంటర్లో పిల్లలు, పెద్దలు ఇద్దరి క్లిష్టమైన కేసులను పరిష్కరిస్తున్నామని, ఆర్థోపెడిక్ ట్రామా, ఫ్రాక్చర్స్, మస్కిలో స్కెలిటల్ ఇంజురీస్ గాయాలకు ప్రత్యేక సంరక్షణ చికిత్సలకై అత్యాధునిక ట్రామా కేర్ సేవలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఆసియా కిక్ బాక్సింగ్‌లో శ్రీహరికి కాంస్య పతకం

పంజాగుట్ట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కంబోడియా దేశంలోని నమ్ పెన్‌లో ఇటీవల జరిగిన ఆసియా కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలో అమీర్‌పేట్‌కు చెందిన కిక్ బాక్సర్ శ్రీహరి కాంస్య పతకం గెలుచుకున్నాడు. నగరంలోని షాజీ కిక్ బాక్సింగ్‌లో కోచ్ అక్షయ్ కుమార్ జోషి ఆధ్వర్యంలో శ్రీహరి కిక్ బాక్సింగ్‌లో శిక్షణ పొందాడు. తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో బంగారు, రజత పతకాలు, గోవాలో జరిగిన వాకో ఇండియా నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలో పతకం సాధించి ఆసియా కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనడానికి రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించాడు. పశ్చిమ బెంగాల్‌లోని దిఘాలోని అంతర్జాతీయ శిబిరంలో శిక్షణ పొంది ఈ నెల ఆరు నుంచి 13 వరకు కంబోడియాలోని నమ్ పెన్‌లో జరిగిన ఆసియా కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొని కాంస్య పతకం గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.



కాంస్య పతకం గెలుచుకున్న శ్రీహరి

సదర్ ఉత్సవాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం

బంజారాహిల్స్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిగూడలో జరిగే సదర్ ఉత్సవాలకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. మాజీ ఎంపీ, గ్రేటర్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్‌కుమార్ యాదవ్‌తో పాటు స్థానిక నాయకుడు కిరణ్ యాదవ్ ముఖ్యమంత్రిని కలిసి యాదవుల కండువాను కప్పి దీపావళి మరుసటి రోజు జరిగే సదర్ ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. అమీర్‌పేట చౌరస్తా నుంచి గ్రీన్‌లాండ్స్ వెళ్లే మార్గంలో సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు.



సీఎం రేవంత్‌రెడ్డితో మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, కిరణ్ యాదవ్ తదితరులు

ఉరేసుకుని వాచ్‌మన్ ఆత్మహత్య

బోయిన్‌పల్లి, అక్టోబరు 17(ఆంధ్ర జ్యోతి): మద్యం మత్తులో ఉరేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నేపాల్ దేశానికి చెందిన శివరాజ్ జగత్‌విశ్వకర్మ(34) భార్యా నలుగురు పిల్లలను తీసుకుని నగరానికి వచ్చి ఓల్డ్‌బోయిన్‌పల్లిలోని ఆర్ఆర్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. స్థానికంగా ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడు. దసరా పండుగ రోజు మద్యం తాగి వచ్చిన శివరాజ్ జగత్ విశ్వకర్మ భార్యతో గొడవపడ్డాడు. ఈ క్రమంలో భార్య పిల్లలను తీసుకుని రసూల్‌పురాలో ఉంటున్న తల్లి వద్దకు పోయింది. మనస్తాపానికి గురైన శివరాజ్ జగత్ విశ్వకర్మ బుధవారం అర్ధరాత్రి గదిలోని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు బోయిన్‌పల్లి పోలీసులకు సమాచారం ఇవ్వగా, వారు వచ్చి మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

అయ్యప్ప భక్తులకు ఉచిత వసతి, అన్నదానం

- 15 ఏళ్లుగా సేవలందిస్తున్న సైంటిఫిక్ కాలనీ వీరాంజనేయ స్వామి ఆలయం
- జనవరి 10 వరకు స్వాములకు సదుపాయం





సైంటిఫిక్ కాలనీ ఆలయంలో కొలువుదీరిన అయ్యప్ప స్వామి, భిక్ష చేస్తున్న అయ్యప్ప భక్తులు

అమీర్‌పేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆలయ కమిటీ సంకల్పసిద్ధికి దాతలు ముందుకు రావడంతో బల్కంపేట సైంటిఫిక్ కాలనీలోని శ్రీ వీరాంజనేయస్వామి శ్రీసాయిమణికంఠ ఆలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. గత నెల 20న ప్రారంభమైన ఈ కార్యక్రమం జనవరి 10వ తేదీ వరకు కొనసాగనుంది. నగరంలోనే మొట్టమొదటిగా ఇక్కడి ఆలయంలో అయ్యప్ప స్వాములకు గత 15 ఏళ్లుగా అన్నదానం కొనసాగిస్తున్నారు. అయ్యప్పస్వామి పరమ భక్తుడైన ఆలయ ప్రధాన కార్యదర్శి కుందారం ప్రభాకరా చారి భగవంతులపైనే భారం వేసి భక్తులు, దాతల సహకారంతో ఇక్కడి ఆలయంలో శ్రీ షిరిడీ సాయిబాబా, శ్రీవీరాంజనేయ, శ్రీసాయి మణికంఠ, శివపాంచయతన, నవగ్రహ ఆలయాలను ఎంతో సుందరంగా నిర్మించి, ఆధ్యాత్మికశోభ ఉట్టిపడేలా చేశారు. 2009లో కేవలం 100 మంది భక్తులతో ప్రారంభమైన అన్నదానం నేడు దశలవారీగా రోజుకు 300 మొదలుకుని జనవరి నాటికి వెయ్యిమంది భక్తులకు అన్నదానం, అల్పాహారం అందించనున్నారు.

మాలధారణ చేసిన భక్తులకు స్నానాలు, వసతి సదుపాయాన్ని కల్పిస్తున్నారు. సెప్టెంబరు నుంచి ఇక్కడి ఆలయం అయ్యప్ప నామస్మరణంతో మారుమోగుతోంది. స్వామి వారు భక్తులతో నిత్య పూజలు, అభిషేకాలు, అర్చనలను అందుకుంటున్నారు.

నవంబరు 16న మహాపడి పూజ

ఎంతో ప్రాచుర్యం పొందిన ఆలయాల్లో ఒక్కటైన ఈ ఆలయంలో అయ్యప్ప స్వామి ఉత్సవాలను పురస్కరించుకుని, నవంబరు 16న మాన్యశ్రీ అరుణ్ గురుస్వామి చేతుల మీదుగా మహాపడి పూజ కార్యక్రమం అంగరంగా వైభవంగా నిర్వహించనున్నారు. ఈ పడిపూజ మహోత్సవాన్ని తిలకించేందుకు నగర నలు మూలల నుండి వేలాది మంది భక్తులు తరలి వచ్చి స్వామియే.. అయ్యప్ప అనే నినాదాలతో హోరెత్తిస్తారు. అత్యంత భక్తి శ్రద్ధలతో అరుణ్ గురుస్వామి ఈ మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

దాతల సహకారంతోనే ఆలయ అభివృద్ధి



దైవభక్తి కలిగిన తనకు దాతలు, భక్తులు అందిస్తున్న సహకారంతోనే పలు దేవుళ్ల మూల విరాట్‌లను ప్రతిష్ఠించి వారికి ఆలయాలను నిర్మించడం జరిగింది. 40 సంవత్సరాల క్రితం కేవలం చిన్న పాటి గుడి నిర్మించిన అందులో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని నెలకొల్పడం జరిగింది. అప్పటి నుండి ఈ ఆలయంలో నిత్య పూజలు, హనుమాన్ జయంతి లాంటి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నాం. తన పట్టుదలను గుర్తించిన స్థానికులు, భక్తులు, దాతలు విరాళాలు అందజేయడంతో షిరిడీలో కొలువుదీరిన సాయిబాబా, శబరిమలో ఆలయంలో కొలువుదీరిన అయ్యప్ప స్వామిలను స్వయంగా తిలకించిన రీతిలో ఆలయాలను నిర్మించాం

- కుందారం ప్రభాకరా చారి, ఆలయ కార్యదర్శి

ఆర్మీ అధికారి ఇంట్లో పనిచేస్తున్న మహిళ అదృశ్యం

తిరుమలగిరి అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆర్మీ అధికారి ఇంట్లో పనిచేస్తున్న మహిళ అదృశ్యమైనది. బొల్లారం పోలీస్‌స్టేషన్ ఎస్సై రామక్రిష్ణ తెలిపిన వివరాల ప్రకారం యాప్రాల్‌కు చెందిన పంగుజ(51) మిలిటరీ క్వార్టర్స్‌లోని ఓ ఆర్మీ అధికారి ఇంట్లో పనిచేస్తుంది. ప్రతీ ఆదివారం లాల్ బజార్‌లోని చర్చి కి ప్రార్థనలు చేయడానికి వెళ్తుంటుంది. ఈ నెల 13న కూడా చర్చికి వెళ్లి, అక్కడి నుంచి సైనిక్‌పురిలో ఉంటున్న తన సోదరి కుమార్తె చంద్రకళ ఇంటికి వెళ్లింది. సాయంత్రం పంగుజను తీసుకుని అమ్ముగుడలో చంద్రకళ విడిచిపెట్టి ఇంటికి పోయింది. రాత్రి అయినా పంగుజ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చంద్రకళకు ఫోన్ చేశారు. అమ్ముగుడ లో విడిపెట్టానని చెప్పింది. అన్ని చోట్లా వెతికినా ఆచూకీ లభించకపోవడంతో గురువారం కుటుంబ సభ్యులు బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

పనికోసం వెళ్లిన యువతి...

బోయిన్‌పల్లి, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి పనికోసం బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైనది. బోయిన్‌పల్లి ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ బోయిన్‌పల్లి హరిజన బస్తీలో నివాసం ఉంటున్న అంజయ్య, బుజ్జి దంపతుల కుమార్తె వీరకుమారి (16) 10వ తరగతి పూర్తి చేసి ఓ టైలరింగ్ దుకాణంలో పనిచేస్తుంది. ఈ క్రమంలో ఓ యువకుడితో పరిచయం ఏర్పడి, అతడితో తరచూ అతనితో ఫోన్‌లో మాట్లాడుతుంది. గమనించిన గమనించిన తల్లి బుజ్జి కుమార్తెను మందలించి ఫోన్ లాక్కుంది. ఈ నెల 16 పనికి వెళ్తున్నాని వెళ్లిన వీరకుమారి తిరిగి ఇంటికి రాలేదు.

ఆందోళన చెందిన తల్లి బుజ్జి గురువారం సాయంత్రం బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తమ కుమార్తెను పవన్ అనే యువకుడు కిడ్నాప్ చేసి ఉంటాడని ఫిర్యాదులో పేర్కొంది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శివశంకర్ తెలిపారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తా: ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్



క్రీడాకారిణి మహేష్ వైష్ణవిని అభినందిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

మారేడుపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): క్రీడల్లో ప్రతిభను చాటే క్రీడాకారులకు అండగా ఉంటూ, వారికి అవసరమైన సహాయ సహకారాలను అందజేసి ప్రోత్సహిస్తానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇంటర్నేషనల్ కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన మహేష్ వైష్ణవి గురువారం వెస్ట్‌మారేడుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా మహేష్ వైష్ణవిని ఎమ్మెల్యే తలసాని అభినందించారు. ఈ నెల 4 నుంచి 13వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికాలోని సన్‌సిటీలో ఇంటర్నేషనల్ కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించగా, 30 దేశాలకు చెందిన 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారని ఎమ్మెల్యేతో చెప్పారు. 84కిలోల విభాగంలో గోల్డ్ మెడల్‌తోపాటు స్ట్రాంగ్ ఉమెన్ ఆఫ్ ద చాంపియన్‌షిప్ మెడల్ లభించిందని చెప్పారు. కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు హాజరవుతున్న తనకు తలసాని ట్రస్ట్ తరఫున తలసాని సాయికిరణ్ యాదవ్ రూ.2 లక్షలు అందించినట్టు తెలిపారు.

బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవడం లేదు: ఎమ్మెల్యే

రెజిమెంటల్‌బజార్ / సనత్‌నగర్, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి): బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవడం లేదని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మోండా మార్కెట్‌లోని ఓల్డ్‌జైల్‌ఖానా వద్ద టైలర్ షాపులు కూలిపోయిన బాధితులకు మేరు సంఘం ఆధ్వర్యంలో కుట్టుమిషన్‌లు, ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బాధితులకు తాను వ్యక్తిగతంగా ఒక్కో కుటుంబానికి రూ.20 వేలు అందజేసినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కలెక్టర్‌కు లేఖ రాసినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు. కార్యక్రమంలో ఆకుల హరికృష్ణ, బీఆర్ఎస్ నాయకులు స్కైలాబ్ యాదవ్, నాగులు,మేరు సంఘం సికింద్రాబాద్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి నరేష్‌రాజ్‌కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఓదెల సత్యనారాయణ, రాజ్‌గోపాల్, సంగేవార్, నర్సింగ్‌రావు, కేక్ శ్రీనివాస్, మహేష్, మహేందర్ పాల్గొన్నారు.

అనంతరం సనత్‌నగర్ డివిజన్ స్వామి టాకీస్ ప్రాంగణంలో షేక్ హర్షద్, ముదాసిర్ నవీద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "పింక్ స్ప్రింక్‌లి" సెలూన్ షాపును ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఆల్‌సోల్స్ డే ఏర్పాట్లకు చర్యలు

పద్మారావునగర్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): నవంబర్ 2న నిర్వహించే 'ఆల్ సోల్స్' డేకు శ్మశాన వాటికల్లో అవసరమైన ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ క్రైస్తవులకు హామీ ఇచ్చారు. గురువారం వెస్ట్‌మారేడుపల్లిలోని ఆయన నివాసంలో తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను బన్సీలాల్‌పేట్ బోయగూడలోని క్యాథలిక్ శ్మశానవాటిక నిర్వాహకులు కలిశారు. ఈ సందర్భంగా పవిత్ర ఆత్మల దినోత్సవం 'ఆల్ సోల్స్' కార్యక్రమాలకు హాజరవుతున్న క్రైస్తవులకు శ్మశానవాటికలలో ఇబ్బందులు కలగండా ఏర్పాట్లు చేయాలని కోరారు.

లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌వోసీ పత్రాలు అందజేత



లబ్ధిదారులకు ఎల్‌వోసీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మారావు

బౌద్ధనగర్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంలో బాధపడుతున్న పేదలకు వైద్య సాయం అందించేందుకు ఎల్లప్పుడు ముందుంటానని సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి. పద్మారావు పేర్కొన్నారు. సీతాఫల్‌మండిలోని క్యాంపు కార్యాలయంలో అనారోగ్యంతో వైద్య చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తున్న లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఎల్‌వోసీ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. వైద్య సాయం కోసం సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయంలో సంప్రదించాలని ఎమ్మెల్యే చెప్పారు.

ఘనంగా డాక్టర్ సూరి భగవంతం జయంతి



డాక్టర్ సూరి భగవంతం జయంతిలో త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి తదితరులు

తార్నాక, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ సూరి భగవంతం 115వ జయంతిని భగవంతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉస్మానియా యూనివర్సిటీలో హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి, గౌరవ అతిథులుగా డీఆర్‌డీవో మాజీ చైర్మన్, రక్షణ శాఖ మాజీ కార్యదర్శి జి. సతీష్‌రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ రిజిస్ట్రార్ పి. లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సూరిభగవంతం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఖగోళశాస్త్రం, భౌతికశాస్త్రం తదితర రంగాల్లో పరిశోధనలపై దృష్టి సారించేలా ప్రోత్సహించారన్నారు. దాంతోపాటు రక్షణ ప్రయోగశాలల స్థాపనకు విశిషంగా కృషి చేశారన్నారు. గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించడం, సైబర్ నేరాలను తగ్గించడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ), మెషిన్ లెర్నింగ్(ఎంఎల్)లో సాంకేతికతలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని ఆయన శాస్త్రవేత్తలను కోరారు. ఈసందర్భంగా డాక్టర్ సూరి భగవంతం ఎక్సలెన్స్ అవార్డులను ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి, డీఆర్‌డీవో విశిష్ట శాస్త్రవేత్త రాజాబాబు, ఎన్ఆర్ఎస్‌సీ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్, ఇంటిలిజెంట్ డిజైన్ సీఈవో రవి నిమ్మగడ్డ, రివీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ మోచర్ల శశిభూషణ్‌కు అందజేశారు.

నేటి నుంచి ఢిల్లీలో గ్లోబల్ హెల్త్ సమ్మిట్



మాట్లాడుతున్న ఆపీ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కత్తుల

బర్కత్‌పుర, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్, గుండెపోటు వ్యాధులను తగ్గించే లక్ష్యంగా ఈ నెల 18, 19, 20 తేదీలలో న్యూఢిల్లీలోని లిమెరిడియన్ హోటల్‌లో 18వ గ్లోబల్ హెల్త్‌సమ్మిట్ నిర్వహిస్తున్నారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్(ఆపీ) అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కత్తుల వివరాలను వెల్లడించారు. భారత్‌లో క్యాన్సర్, గుండెపోటు రోగుల సంఖ్య పెరుగుతోందన్న ఆయన, కలుషిత ఆహారాలు, పాన్, గుట్కా, మద్యం వల్ల క్యాన్సర్ బారిన పడుతున్నారని పేర్కొన్నారు. హెల్త్ సమ్మిట్‌లో ప్రపంచవ్యాప్తంగా వివిధ వైద్య విభాగాలలో నిష్ణాతులైన వైద్యనిపుణులు, వైద్యపరిశోధకులు, వైద్యవిద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. క్యాన్సర్, గుండెపోటు జబ్బులు, జన్యుపరమైన అంశాలు, వాతావరణ పరిస్థితులపై పరిశోధకులు తమ పరిశోధన పత్రాలు సమర్పిస్తారని ఆయన తెలిపారు. సమ్మిట్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, కేంద్ర వైద్యారోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా తదితరులు పాల్గొంటారని తెలిపారు.

పగిలిన మ్యాన్‌హోళ్లు

అడ్డగుట్ట డివిజన్‌లో రోడ్లపై మురుగు పరుగు



వెంకట్‌నగర్‌లోని రేషన్ దుకాణం వద్ద పగిలిపోయిన మ్యాన్‌హోల్



అడ్డగుట్ట సీ-సెక్షన్ ఇంటి (నంబర్10-46సి/74) ముందు పారుతున్న మురుగు



అడ్డగుట్ట ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్ద పగిలిన మ్యాన్‌హోళ్లు

అడ్డగుట్ట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లి రోడ్లపై మురుగు పరుగులు పెడుతుంది. ప్రధాన రహదారులు, ఇళ్ల మధ్య మురుగు నిల్వడంతో దుర్వాసన వెలువడుతూ దోమలు వృద్ధి చెందుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్న. పిల్లలు, వృద్ధులు అనారోగ్యాలకు గురవుతున్నారని వాపోతున్నారు. మూడు నెలల నుంచి ఇదే పరిస్థితి నెలకొన్నదని, అయినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడ లేదన మండిపడుతున్నారు. అడ్డగుట్ట డివిజన్‌లోని మారేడుపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న జేఎన్ఎన్ఆర్ఎం క్వార్టర్స్ వెనుక భాగాన మ్యాన్‌హోళ్లు పగిలిపోయాయి. వెంకట్‌నగర్‌లోని రేషన్ దుకాణం వద్ద కూడా మ్యాన్‌హోల్ పగిలిపోయింది. అడ్డగుట్ట సీ సెక్షన్ ఇంటి నెంబరు 10-4-సి/74 సమీపంలో... ఢిల్లీ పబ్లిక్ స్కూలు పక్కన మ్యాన్‌హోళ్లు పగిలి డ్రైనేజీలు పొంగిపొర్లుతూ మురుగునీరు రోడ్డుపై పారుతుంది. మురుగు సమస్యను పరిష్కరించాలని స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులకు, కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. అయినా ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదు. రోజు తెల్లవారుజామున 5 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు, తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు లీక్ అయి మురుగునీరు ప్రధాన రోడ్లు, ఇళ్ల మధ్య పారుతుందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి డ్రైనేజీ మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేసి, మురుగు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తాం: కాంగ్రెస్

అడ్డగుట్ట డివిజన్‌లో సమస్యలపై ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాళ్లు రామలీల, లలిత లోహియానగర్ బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈనెల 17న 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన ఎన్నాళ్లీ బాధలు కథనానికి వారు స్పందించారు. బుధవారం అడ్డగుట్ట డివిజన్‌తోపాటు మొండిబండనగర్ బస్తీలో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి లోహియానగర్ బస్తీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



లోహియానగర్ బస్తీలో మురుగును పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకురాళ్లు రామలీల, లలిత

రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన అవసరం: డాక్టర్ గురువారెడ్డి



కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ ఏవీ గురువారెడ్డి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన చాలా అవసరమని సన్ షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ చైర్మన్, కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ ఏవీ గురువారెడ్డి పేర్కొన్నారు. ట్రాఫిక్ చట్టాల అమలు, మౌలిక సదుపాయాలు, వాహన భద్రతా చర్యలు, రహదారి భద్రతా కార్యక్రమాలపై దృష్టి సాధించడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని ఆయన అన్నారు. ట్రామా డే సందర్భంగా గురువారం బేగంపేటలోని కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు రోడ్డుభద్రతా కార్యక్రమాల అవసరమని, మౌలిక సదుపాయాలు లేని ప్రాంతాల్లో ట్రాఫిక్ చట్టాలను అమలు చేయడం, ప్రజలకు అవగాహన కల్పించడం, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీంలను బలోపేతం చేయడం వల్ల ప్రమాదాలను అరికట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. సర్వేజనా ఫౌండేషన్ వెనుకబడిన వర్గాలకు ప్రత్యేకంగా సంరక్షణ అందించడంలో కృషి చేస్తుందని డాక్టర్ గురువారెడ్డి తెలిపారు. స్వాప్ సంస్థ చొరవ, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ వంటి ప్రభుత్వ సంస్థల సహకారంతో రాబోయే దశాబ్దంలో రోడ్డు ప్రమాదాలను 5 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయాలపాలైన వారికి నిపుణులైన ఆర్థోపెడిక్ సర్జన్ల సేవలు ఎంతో అవసరం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 1.3 మిలియన్ల మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, రోడ్డు ప్రమాదాలను పరిష్కరించడంలో గాయాల నివారణ, నిర్వహణ కీలకమైన అంశమన్నారు. ట్రామా సెంటర్లో పిల్లలు, పెద్దల క్లిష్టమైన కేసులను పరిష్కరిస్తున్నామన్నారు. ఆర్థోపెడిక్ ట్రామా, ఫ్రాక్చర్స్ మస్కిలో స్కెలిటల్ ఇంజురీస్ గాయాలకు ప్రత్యేక సంరక్షణ చికిత్సలకై అత్యాధునిక ట్రామా కేర్ సేవలను అందిస్తున్నట్లు డాక్టర్ గురువారెడ్డి తెలిపారు.

ఉరేసుకుని వాచ్‌మన్ ఆత్మహత్య

బోయిన్‌పల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఉరేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నేపాల్ దేశానికి చెందిన శివరాజ్ జగత్‌విశ్వకర్మ(34) భార్యా నలుగురు పిల్లలను తీసుకుని నగరానికి వచ్చి ఓల్డ్‌బోయిన్‌పల్లిలోని ఆర్ఆర్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. స్థానికంగా ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. దసరా పండుగ రోజు మద్యం తాగి వచ్చిన శివరాజ్ జగత్ విశ్వకర్మ భార్యతో గొడవపడ్డాడు. ఈ క్రమంలో భార్య పిల్లలను తీసుకుని రసూల్‌పురాలో ఉంటున్న తల్లి వద్దకు పోయింది. మనస్తాపానికి గురైన శివరాజ్ జగత్ విశ్వకర్మ బుధవారం అర్ధరాత్రి గదిలోని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు బోయిన్‌పల్లి పోలీసులకు సమాచారం ఇవ్వగా, వారు వచ్చి మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

పనికోసం వెళ్లిన యువతి అదృశ్యం

బోయిన్‌పల్లి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి పనికోసం బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైనది. బోయిన్‌పల్లి ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ బోయిన్‌పల్లి హరిజన బస్తీలో నివాసం ఉంటున్న అంజయ్య, బుజ్జి దంపతుల కుమార్తె వీరకుమారి (16) 10వ తరగతి పూర్తి చేసి ఓ టైలరింగ్ దుకాణంలో పనిచేస్తుంది. ఈ క్రమంలో ఓ యువకుడితో పరిచయం ఏర్పడి, అతడితో తరచూ అతనితో ఫోన్‌లో మాట్లాడుతుంది. గమనించిన గమనించిన తల్లి బుజ్జి కుమార్తెను మందలించి ఫోన్ లాక్కుంది. ఈ నెల 16 పనికి వెళ్తున్నాని వెళ్లిన వీరకుమారి తిరిగి ఇంటికి రాలేదు. ఆందోళన చెందిన తల్లి బుజ్జి గురువారం సాయంత్రం బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తమ కుమార్తెను పవన్ అనే యువకుడు కిడ్నాప్ చేసి ఉంటాడని ఫిర్యాదులో పేర్కొంది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శివశంకర్ తెలిపారు.

ఆర్మీ అధికారి ఇంట్లో పనిచేస్తున్న మహిళ అదృశ్యం



పంగుజ

తిరుమలగిరి అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆర్మీ అధికారి ఇంట్లో పనిచేస్తున్న మహిళ అదృశ్యమైనది. బొల్లారం పోలీస్‌స్టేషన్ ఎస్సై రామక్రిష్ణ తెలిపిన వివరాల ప్రకారం యాప్రాల్‌కు చెందిన పంగుజ(51) మిలిటరీ క్వార్టర్స్‌లోని ఓ ఆర్మీ అధికారి ఇంట్లో పనిచేస్తుంది. ప్రతీ ఆదివారం లాల్‌బజార్‌లోని చర్చి కి ప్రార్థనలు చేయడానికి వెళ్తుంటుంది. ఈ నెల 13న కూడా చర్చికి వెళ్లి, అక్కడి నుంచి సైనిక్‌పురిలో ఉంటున్న తన సోదరి కుమార్తె చంద్రకళ ఇంటికి వెళ్లింది. సాయంత్రం పంగుజను తీసుకుని అమ్ముగుడలో చంద్రకళ విడిచి పెట్టి ఇంటికి పోయింది. రాత్రి అయినా పంగుజ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చంద్రకళకు ఫోన్ చేశారు. అమ్ముగుడ లో విడిపెట్టానని చెప్పింది. అన్ని చోట్లా వెతికినా ఆచూకీ లభించకపోవడంతో గురువారం కుటుంబ సభ్యులు బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

రోడ్లు, ఫుట్‌పాత్‌లను అక్రమిస్తే కఠిన చర్యలు: డీసీపీ రాహుల్ హెగ్డే

రెజిమెంటల్‌బజార్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌లు, రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ డీసీపీ రాహుల్‌హెగ్డే హెచ్చరించారు. గురువారం మోండామార్కెట్ బాటా షోరూం నుంచి అల్పా హోటల్ వరకు ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించారు. రోడ్లు, ఫుట్‌పాత్‌లపై పెట్టిన సామగ్రిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు పాదచారులు ఫిర్యాదు చేశారని డీసీపీ తెలిపారు. నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు మట్లాడుతూ అక్రమణల వలన అగ్నిప్రమాదాలు సంభవించినపుడు ఫైర్ ఇంజన్లు, అంబులెన్స్ వెళ్లే పరిస్థితి లేదన్నారు. దుకాణాల తొలగింపులో మహాకాళీ, గోపాలపురం, మారేడుపల్లి, తిరుమలగిరి, బేగంపేట, బోయినపల్లి ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.



కర్నాటక రాష్ట్ర మంత్రి సతీష్ జారికిహోలీతో మాట్లాడుతున్న గద్దర్ వెన్నెల

వాల్మీకి జయంతి వేడుకల్లో కాంగ్రెస్ నాయకురాలు వెన్నెల

సికింద్రాబాద్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): బెంగుళూరులో కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకల్లో తెలంగాణ కాంగ్రెస్ నాయకురాలు గద్దర్ వెన్నెల పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి రాజ గురువు పూర్ణానందస్వామి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కర్నాటక రాష్ట్ర మంత్రి సతీష్ జారికిహోలీతో సమావేశం అయిన గద్దర్ వెన్నెల రెండు రాష్ట్రాల రాజకీయాలపై చర్చించారు.

ఐదునెలలుగా పనిచేయని పవర్ బోర్‌వెల్

బౌద్ధనగర్, అకోబరు 17(ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్ బీదలబస్తీలో పవర్ బోర్‌వెల్ పనిచేయడం లేదు. దీంతో బస్తీవాసులు నీటి కోసం తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్తీవాసుల అభ్యర్థన మేరకు నాలుగేళ్ల క్రితం బస్తీలో పవర్‌బోరు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 5 నెలల నుంచి బోర్ పనిచేయడం లేదు. ఇటీవల జలమండలి కార్యాలయంలో జీఎంకు, స్థానిక కార్పొరేటర్‌కు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పవర్‌బోర్‌వెల్‌కు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.



సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం చండీహోమం నిర్వహించారు. జంటనగరాల నుంచి తరలివచ్చిన భక్తులు హోమంలో పాల్గొని పూజలు చేశారు.
(సికింద్రాబాద్-ఆంధ్రజ్యోతి)

అయ్యప్ప భక్తులకు ఉచిత వసతి, అన్నదానం





సైంటిఫిక్ కాలనీ ఆలయంలో కొలువుదీరిన అయ్యప్ప స్వామి, భిక్ష చేస్తున్న అయ్యప్ప భక్తులు

- 15 ఏళ్లుగా సేవలందిస్తున్న సైంటిఫిక్ కాలనీ వీరాంజనేయ స్వామి ఆలయం
- జనవరి 10 వరకు స్వాములకు సదుపాయం

అమీర్‌పేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆలయ కమిటీ సంకల్పసిద్ధికి దాతలు ముందుకు రావడంతో బల్కంపేట సైంటిఫిక్ కాలనీలోని శ్రీ వీరాంజనేయస్వామి శ్రీసాయిమణికంఠ ఆలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. గత నెల 20న ప్రారంభమైన ఈ కార్యక్రమం జనవరి 10వ తేదీ వరకు కొనసాగనుంది. నగరంలోనే మొట్టమొదటిగా ఇక్కడి ఆలయంలో అయ్యప్ప స్వాములకు గత 15 ఏళ్లుగా అన్నదానం కొనసాగిస్తున్నారు. అయ్యప్పస్వామి పరమ భక్తుడైన ఆలయ ప్రధాన కార్యదర్శి కుందారం ప్రభాకరాచారి భగవంతులపైనే భారం వేసి భక్తులు, దాతల సహకారంతో ఇక్కడి ఆలయంలో శ్రీ షిరిడీ సాయిబాబా, శ్రీవీరాంజనేయ, శ్రీసాయి మణికంఠ, శివపాంచయతన, నవగ్రహ ఆలయాలను ఎంతో సుందరంగా నిర్మించి, ఆధ్యాత్మికశోభ ఉట్టిపడేలా చేశారు. 2009లో కేవలం 100 మంది భక్తులతో ప్రారంభమైన అన్నదానం నేడు దశలవారీగా రోజుకు 300 మొదలుకుని జనవరి నాటికి వెయ్యిమంది భక్తులకు అన్నదానం, అల్పాహారం అందించనున్నారు.

మాలధారణ చేసిన భక్తులకు స్నానాలు, వసతి సదుపాయాన్ని కల్పిస్తున్నారు. సెప్టెంబరు నుంచి ఇక్కడి ఆలయం అయ్యప్ప నామస్మరణంతో మారుమోగుతోంది. స్వామి వారు భక్తులతో నిత్య పూజలు, అభిషేకాలు, అర్చనలను అందుకుంటున్నారు.

నవంబరు 16న మహాపడి పూజ

ఎంతో ప్రాచుర్యం పొందిన ఆలయాల్లో ఒక్కటైన ఈ ఆలయంలో అయ్యప్ప స్వామి ఉత్సవాలను పురస్కరించుకుని, నవంబరు 16న మాన్యశ్రీ అరుణ్ గురుస్వామి చేతుల మీదుగా మహాపడి పూజ కార్యక్రమం అంగరంగా వైభవంగా నిర్వహించనున్నారు. ఈ పడిపూజ మహోత్సవాన్ని తిలకించేందుకు నగర నలు మూలల నుండి వేలాది మంది భక్తులు తరలి వచ్చి స్వామియే.. అయ్యప్ప అనే నినాదాలతో హోరెత్తిస్తారు. అత్యంత భక్తి శ్రద్ధలతో అరుణ్ గురుస్వామి ఈ మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

దాతల సహకారంతోనే ఆలయ అభివృద్ధి



దైవభక్తి కలిగిన తనకు దాతలు, భక్తులు అందిస్తున్న సహకారంతోనే పలు దేవుళ్ల మూల విరాట్‌లను ప్రతిష్ఠించి వారికి ఆలయాలను నిర్మించడం జరిగింది. 40 సంవత్సరాల క్రితం కేవలం చిన్న పాటి గుడి నిర్మించిన అందులో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని నెలకొల్పడం జరిగింది. అప్పటి నుండి ఈ ఆలయంలో నిత్య పూజలు, హనుమాన్ జయంతి లాంటి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నాం. తన పట్టుదలను గుర్తించిన స్థానికులు, భక్తులు, దాతలు విరాళాలు అందజేయడంతో షిరిడీలో కొలువుదీరిన సాయిబాబా, శబరిమలో ఆలయంలో కొలువుదీరిన అయ్యప్ప స్వామిలను స్వయంగా తిలకించిన రీతిలో ఆలయాలను నిర్మించాం

\- కుందారం ప్రభాకరా చారి, ఆలయ కార్యదర్శి

ఎడ్యుకేషన్ ఫెయిర్‌కు విశేష స్పందన



విద్యార్థులతో మాట్లాడుతున్న యూనివర్సిటీల ప్రతినిధులు

బోయిన్‌పల్లి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): బోయినపల్లిలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్‌లో రెండురోజుల పాటు 'ఎడ్యుకేషన్ కెరీర్ ఫెయిర్-2024' నిర్వహించారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో దేశంలోని 23 విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు. గురువారం నగరంలోని వివిధ కాలేజీలకు చెందిన దాదాపు 800 మంది విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు. భవిష్యత్‌లో మంచి కోర్సులను ఎంపిక చేసుకోవడానికి ఎడ్యుకేషన్ కెరీర్ ఫెయిర్ సహాయపడిందని విద్యార్థులు, తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. దేశంలో ప్రసిద్ధిచెందిన యూనివర్సిటీ ప్రతినిధులతో మాట్లాడే అవకాశం లభించినందుకు నిర్వాహకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఎడ్యుకేషన్ కెరీర్ ఫెయిర్‌కు విశేష స్పందన వచ్చిందని, భవిష్యత్తులో మరిన్ని ఎడ్యుకేషన్ ఫెయిర్‌లను నిర్వహిస్తామని పాఠశాల కరస్పాండెంట్ అల్ఫోన్స్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సువర్ణలత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయంలో అఘోరి నాగసాధువు పూజ



చండీహోమం నిర్వహిస్తున్న పూజారులు

రెజిమెంటల్‌బజార్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయంలో శాంతి చండీహోమం పూర్ణాహుతి నిర్వహించారు.గురువారం అఘోరి నాగసాధువు ఆలయం సందర్శించి పూజలు చేశారు. విశ్వహిందు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బీఎస్ నరసింహ, బజరంగ్‌దళ్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాం తదితరులు అలయాన్ని సందర్శించారు. హైందవ సనాతన ధర్మాన్ని రక్షించడానికి శనివారం (19వ తేదీ) సికింద్రాబాద్ బందుకు పిలుపునిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన ప్రదర్శనకు పిలుపునిస్తామని తెలిపినట్లు కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు.

భూలక్ష్మమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

- అన్నప్రసాద వితరణ



అన్నప్రసాద వితరణలో నరసింహన్ తదితరులు

తిరుమలగిరి అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): బొల్లారం డౌటన్‌బజార్‌లోని భూలక్ష్మమ్మ ఆలయంలో పౌర్ణమి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.నరసింహన్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అరవింద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.